మార్పు కోసం...
# మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL

ప్రచురణ : హైదరాబాద్, ఖమ్మం, అమరావతి, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి/ చీఫ్ ఎడిటర్ : జి. శ్రీధర్ /సంపుటి :5 సంచిక 223 06 మంగళవారం, ఫిబ్రవరి 2024 పేజీలు: 4/వెల రూ5/-

విలేకరులు కావలెను
హైదరాబాద్, అమరావతి
కేంద్రాలుగా
నడుపబడుతున్న
మరో ఉదయం
(అక్రిడేషన్ కలిగి ఉన్న)
తెలుగు దినపత్రికకు తెలంగాణ
ఆంధ్ర ప్రదేశ్ లలోని అన్ని జిల్లాలకు
ఇన్చార్జులు, నియోజకవర్గం మండలాలకు
విలేకరులు కావలెను
మరిన్ని వివరాలకు సంపాదించండి
సెల్:9154842842



## ఇండియా కూటమి
# కుప్పకూలింది


- రాష్ట్రపతి ప్రసంగంపై లోక్ సభలో ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ
- ప్రసంగించిన ప్రధాని మోదీ
- ప్రజల ఆశీర్వాదం తమకు ఎప్పుడూ ఉంటుందన్న మోదీ
- బీజేపీపై పోటీ చేయడానికి విపక్షాలు భయపడుతున్నాయని ఎద్దేవా
- ఇండియా కూటమి పేరుతో కాంగ్రెస్ హంగామా చేసిందని విమర్శలు
- కూటమి నేతలకు ఒకరిపై ఒకరికి నమ్మకం లేదని వ్యాఖ్యలు
- లక్షలాది మంది నిత్యం సందర్శిస్తారు.

2 లో

న్యూఢిల్లీ,ఫిబ్రవరి5(మరో ఉదయం):

## పన్ను వాటాల చెల్లింపులో
# వివక్ష
### అధిర్ రంజన్ వ్యాఖ్యలను తిప్పి కొట్టిన నిర్మల

న్యూఢిల్లీ,ఫిబ్రవరి5(మరో ఉదయం):



బీజేపీయేతర రాష్ట్రాలకు రావాల్సిన జీఎస్టీ బకాయిలు, పన్ను వాటాలను చెల్లించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌధరి చేసిన ఆరోపణలను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తోసిపుచ్చారు. లోక్‌సభలో సోమవారం ఆమె మాట్లాడుతూ అధిర్ రంజన్ ఆరోపణలు రాజకీయ కోణంలో ఉన్నాయని తప్పుపట్టారు.రాష్ట్రానికో రకంగా తన ఇష్టానుసారంగా నిబంధనలను మార్చే హక్కు తనకు లేదని, ఇది తమ పార్టీ రాజకీయాలకూ విరుద్ధమని నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. తనకు నిబంధనలను మార్చే బాధ్యత ఉండదని, తాను నిబంధనలను నూరు శాతం అనుసరించాల్సిందేనని పేర్కొన్నారు. పన్నుల వాటా రాష్ట్రాల మధ్య పంపిణీని ఫైనాన్స్ కమిషన్ నిర్దేశిస్తుందని ఆమె వివరించారు. ఫైనాన్స్ కమిషన్ సిఫార్సులను తాను అమలు చేయాల్సి ఉంటుందని అన్నారు. దీన్ని తాము ఎలాంటి భయం, పక్షపాతం లేకుండా చేపడతామని తెలిపారు. ఈ ప్రక్రియ ఇలా సాగుతుంటే కొన్ని రాష్ట్రాలు రాజకీయ రంగు పులుముతూ ఆయా రాష్ట్రాల పట్ల వివక్ష కనబరుస్తున్నామని ఆరోపిస్తున్నాయని అభ్యంతరం వ్యక్తం చేశారు. తనకు ఈ రాష్ట్రం ఇష్టం లేదని వారికి చెల్లింపులు నిలిపివేయడంని ఏ ఆర్థిక మంత్రి జోక్యం చేసుకోవడం సాధ్యం కాదని అన్నారు.

## పదేళ్ల కెసిఆర్ పాలనలో ప్రాజెక్టులను
# అప్పగించలే



2 లో

- రెండు నెలల్లోనే కెఆర్ఎంబికి కృష్ణా ప్రాజెక్టుల అప్పగింత
- సిఎం రేవంత్ భాష మర్యాదకరంగా లేదు
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్,ఫిబ్రవరి5(మరో ఉదయం):

## ఎమ్మెల్సీ కవిత పిటిషన్‌పై
# విచారణ వాయిదా


న్యూఢిల్లీ: ఫిబ్రవరి5(మరో ఉదయం)



బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది. ఈ నెల 16కు విచారణ వాయిదా వేస్తున్నట్లు సుప్రీంకోర్టు వెల్లడించింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) విచారణ తీరును తప్పుబడుతూ కవిత పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే.సీఆర్పీసీ నిబంధనలు పాటించడంలేదని.. ఈడీ ఆఫీస్‌లో మహిళను విచారించడం సరికాదంటూ పిటిషన్‌లో ఆమె పేర్కొన్నారు. ఈ పిటిషన్‌ను విచారించిన కోర్టు.. అభిషేక్ బెనర్జీ కేసుతో జత చేస్తామని తెలిపింది. అన్ని పిటిషన్లను కలిపి సుప్రీంకోర్టు విచారించనుంది. ఈ నెల 16న తుది విచారణ జరగనుంది.

## నేడు తెలంగాణ
# భవన్‌కు కెసిఆర్
### కృష్ణాబోర్డుకు ప్రాజెక్టుల అప్పగింతంపై సమీక్ష

హైదరాబాద్,న్యూఢిల్లీ,ఫిబ్రవరి5(మరో ఉదయం):



బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మంగళవారం తెలంగాణ భవన్‌కు రానున్నారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత తొలిసారిగా కేసీఆర్ తెలంగాణ భవన్‌కు వస్తున్నారు. ఉదయం 11 గంటలకు కృష్ణా పరివాహక ప్రాంతంలో ఉన్న ఉమ్మడి జిల్లాల నేతలతో బీఆర్ఎస్ అధినేత సమావేశం కానున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్, ఖమ్మం, నల్గొండ, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ముఖ్యనేతలు ఈ సమావేశానికి హాజరుకానున్నారు. కృష్ణా బేసిన్‌లో ఉన్న ఉమ్మడి ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించడంపై భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నారు. అసెంబ్లీ సమావేశాలు, క్యాబినెట్‌లో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై బీఆర్ఎస్ నేతలు చర్చ జరుపనున్నారు. అలాగే అసెంబ్లీ సమావేశాల తర్వాత నల్గొండ జిల్లాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభకు సంబంధించి రేపటి సమావేశంలో గులాబీ నేతలు చర్చించనున్నారు.

# మారనున్న వాహనాల రిజిస్ట్రేషన్

- తెలంగాణలో వాహనాల రిజిస్ట్రేషన్ నెంబర్‌లో TS నుTG కి మార్చుకోవాలా?
- జీవో తర్వాత వచ్చే కొత్త వాహనాలకు మాత్రమే వర్తిస్తుందంటోన్న అధికారులు
- రాష్ట్ర విభజన సమయంలో ఏపీ నుంచి టీఎస్‌కు మార్చుకోవాల్సిన అవసరం రాలేదని వివరణ



ఫిబ్రవరి5(మరో ఉదయం)

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక వాహన రిజిస్ట్రేషన్లలో ఇప్పటిరకు నెంబరుకు ముందు రాష్ట్రం పేరును సూచించేలా టీఎస్ అనే అక్షరాలు ఉండేవి. అయితే, టీఎస్ స్థానంలో ఇకపై టీజీ అనే అక్షరాలు రానున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన మంత్రివర్గ సమావేశం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. దీంతో తమ వాహనాల రిజిస్ట్రేషన్ నెంబర్‌ను మార్చుకోవాలా? అనే అనుమానాన్ని చాలామంది వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రవాణాశాఖ అధికారులు నెంబర్ మార్పుపై స్పష్టతను ఇస్తున్నారు.ప్రస్తుతం ఉన్న నెంబర్ ప్లేట్లను మార్చుకోవాల్సిన అవసరం లేదని అధికారులు సూచిస్తున్నారు. జీవో ఇచ్చిన తర్వాత కొత్తగా వచ్చే వాహనాలకు మాత్రమే టీజీ పేరుతో రిజిస్ట్రేషన్ చేస్తారని చెబుతున్నారు. గతంలో రాష్ట్ర విభజన నేపథ్యంలోనూ ఏపీ నుంచి టీఎస్‌గా మార్చుకోవాల్సిన అవసరం రాలేదని గుర్తు చేస్తున్నారు. అప్పటికే రిజిస్ట్రేషన్ అయిన వాహనాలు యథావిధిగా కొనసాగాయని... ఇప్పుడూ అదే పద్ధతి కొనసాగవచ్చునని అంటున్నారు.

## 6,100 టీచర్ పోస్టుల భర్తీకి
# ఏపీ క్యాబినెట్ ఆమోదం

- మెగా డీఎస్సీ పేరిట దగా... 30 వేల పోస్టులుంటే 6 వేల పోస్టులకు నోటిఫికేషన్ ఏంటి?: నాగబాబు
- రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన డీఎస్సీ అభ్యర్థులతో నాగబాబు సమావేశం
- ఎన్నికల సమయంలో నిరుద్యోగులను మరోసారి మోసం చేస్తున్నారని ఆగ్రహం
- పాదయాత్రలో ఇచ్చిన హామీ ఏమైంది జగన్ గారూ? అంటూ ప్రశ్నించిన నాగబాబు



ఫిబ్రవరి5(మరో ఉదయం)

ఏపీ క్యాబినెట్ ఇటీవల 6,100 టీచర్ పోస్టులతో డీఎస్సీకి ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. దీనిపై జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు స్పందించారు. ఇవాళ మంగళగిరి జనసేన కార్యాలయంలో రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన డీఎస్సీ అభ్యర్థులతో నాగబాబు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మెగా డీఎస్సీ పేరిట వైసీపీ దగా చేస్తోందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో 25 నుంచి 30 వేల వరకు ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉంటే, కేవలం 6,100 పోస్టులకు నోటిఫికేషన్ ఏంటని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో మరోసారి నిరుద్యోగులను మోసం చేయడానికే ఈ నోటిఫికేషన్ డ్రామాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగులపై జగన్ సర్కారుకు నిజమైన ప్రేమ ఉంటే 30 వేల ఉపాధ్యాయ పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వాలని నాగబాబు డిమాండ్ చేశారు. 23 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ అంటూ పాదయాత్రలో ఇచ్చిన హామీ ఏమైంది జగన్ గారూ? అంటూ నిలదీశారు.

మార్పు కోసం... మరో ఉదయం TELUGU DAILY & NEWS CHANNEL

# సంపాదకీయం

## రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాస్తున్న నేతలు !

మరోమారు ఎన్నికలకు వెళుతున్నాం. ఐదేళ్లకోసారి ఎన్నికలు జరుగుతున్నాయి. కొత్త పాలకులు వస్తున్నారు. కానీ పాలనలో మాత్రం మార్పు కానరావడం లేదు. యధారాజా ..తథా ప్రజా అన్నచందంగా కేంద్రం బాటలోనే రాష్ట్రాలు నడుస్తున్నాయి. ఎంత వెనకేసుకుందామా అన్నదే అందిర లక్ష్యం అయ్యింది. రాజ్యాంగ స్ఫూర్తికి విగాతం కలిగేలా పాలకులు వ్యవహరిస్తున్నారు. ఇలా ఎన్నిసార్లు ఎన్నికలు వచ్చినా పాలకుల్లో చిత్తశుద్ధి లేని కారణంగా ప్రజల జీవన విధానంలో మార్పులు రావడం లేదు. నిరుద్యోం తీరడం లేదు. నిజానికి భారత రాజ్యాంగం ఈ దేశ ప్రజలందరినీ సమస్కంధులుగా, సమాన వాటాదారులుగా ప్రకటించింది. అయినప్పటికీ ఇంకా ఇన్ని కోట్లమంది ప్రజలు నిస్సహాయులుగా నిరుపేదలుగా మిగిలి పోవడానికి కారణం ఏమిటి? ఇది రాజ్యాంగం లోపమా.. లేక నాయకుల లోపమా అన్నది చర్చించాలి. భారత రాజ్యాంగాన్ని మార్చాలన్న ప్రతిపాదనలపై రాజకీయా పార్టీల నేతలు చర్చించాలి. ఎక్కడ వైఫల్యం చెందుతున్నామో గుర్తించాలి. రాజ్యాంగ ఇంతకాలం కేవలం రాజకీయనాయకుల అవసరాలను మాత్రమే తీర్చింది. పెత్తందారీలకు మాత్రమే మేలు చేసింది. బడాబాబులను మరింత పెద్దవారుగా ఎదగడానికి దోహదపడింది. సామాన్యులు సామాన్యులగానే ఉండి పోయారు. విద్య,ఉద్యోగం,వైద్యం వంటి వాటిల్లో ఖచ్చితమైన హామీని పొందలేకపోయారు. ఇవన్నీ చర్చించాల్సిన సమయం ఇప్పుడు వచ్చింది. రాజ్యంగం లో ఉన్న అంశాలను చర్చించాలి. ఎక్కడ మనం విఫలం అయ్యామో చర్చించాలి. కారకులు ఎవరో తేల్చాలి. రాజ్యాంగం అంటూ మార్చాల్సి వస్తే రాజకీయ నాయకుల పెత్తనం లేకుండా ఉండేలా చూసుకోవాలి. రాజ్యాంగం అంటే శిలాశాసనంగా ఉండాలి. దానిని కాదని పక్కకు తొలగితే ఉరివేసే విధంగా శిక్షలు ఉండాలి. భయం ఉంటే తప్ప ప్రజలకు న్యాయం జరగదు. నిజానికి రాజ్యాంగాన్ని ప్రజలకు అనుగుణంగా మార్చాల్సిన అవసరంపై చర్చచేయాలి. కేవలం కొన్ని చట్టాలను మార్చడం వల్ల లాభం లేదు. రాజకీయ నాయకుల అభీష్టం మేరకు కాకుండా ప్రజల ఆలోచనలకు అనుగుణంగా, సమాజాంలో అసవరాలకు అనుగుణంగా..మారిన ప్రపంచగతికి అనుగుణంగా మన రాజ్యాంగంలో మార్పులపై చర్చించాల్సి ఉంది. ఒకే వ్యక్తి జీవిత పర్యంతం పదవులను పట్టుకుని వేలాడే పద్ధతి పోవాలి. రిజర్వేషన్లు ఒకే కుటుంబంలో జీవితాంతం అనుభవించే దశ పోవాలి. 130 కోట్ల మందికి అనుగుణంగా రాజ్యాంగం మారాలి. అంతరికీ సమాన ఫలాలు దక్కేలా చట్టాలు ఉండాలి. రిజర్వేషన్ల ఫలాలు అన్ని కుటుంబాలకు వరుసగా అందాలంటే ఒక్కో కుటుంబానికి గరిష్టంగా రెండు పర్యాయాలు మాత్రమే దక్కాలి. రాజకీయంగా కూడా రిజర్వేషన్లు రావాలి. సర్పంచ్ మొదలు ఎంపిలు, ఎమ్మెల్యేల వరకు ఒక వ్యక్తి రెండు పర్యాయాలకు మించి పదవిలో ఉండకుండా.. అమెరికా తరహాలో రిజర్వేషన్లు ఉండాలి. అప్పుడు ప్రజలకు మరిన్ని అవకాశాలు వస్తాయి. మేధావుల సమక్షంలో ప్రజల అభీష్టం మేరకు మార్పులు,చేర్పులపై క్షేత్రస్థాయిలో చర్చించాలి. ప్రజల నుంచి సూచనలు స్వీకరించాలి. ప్రస్తు రాజ్యాంగం మూలాలను విడవకుండా పటిష్ట రాజ్యాంగాన్ని పునర్ రచించుకునేందుకు సిద్దపడాలి. అలా చేయడం ద్వారా ప్రజలకు రాజ్యాంగ రక్షణ దక్కగలదు. నిరంతరా యంగా రాజకీయ నేతలు పదవులు పట్టుకుని వేలాడడం వల్లనే రాజ్యాంగం అపహాస్యం అవుతోంది. పేదలకు రక్షణ కల్పించలేకపోతున్నది. రాజకీయ నాయకులు తమకు అనుకూలంగా పాలన చేస్తున్నారు. తాము చెప్పిందే రాజ్యాంగం అన్నరీతిలో సాగుతున్నారు. అందరికీ సమాన స్థాయిలో నాణ్యమైన విద్య, వైద్యం, ఉద్యోగ,ఉపాధి అవకాశాలను అందివ్వలేకపోవడం వల్ల రాజ్యాంగం అపహాస్యం అవుతోంది. ఇది రాజకీయ నాయకుల కురుచ బుద్ధి వల్ల, స్వార్థం వల్ల, అధికార యావ వల్ల అని తేలింది.అందుకు కారణం

రాజకీయాలే అని విద్యావేత్తలు, ఆర్థిక నిపుణులు, సామాజిక శాస్త్రవేత్తలు ఇప్పుడు ఆందోళన చెబుతు న్నారు. స్వాతంత్ర్య స్ఫూర్తి కొరవడింది. అంబేడ్కర్ పేరు చెప్పి విగ్రహాలు పెట్టి ఆ మహానుభావుడి స్ఫూర్తికి తూట్లు పొడుస్తున్నారు. దరికంపై విజయం సాధించ గలిగే చర్యలు జరగడంలేదు. నిర్ణయాలు ఉండడం లేదు. ప్రజలందరికీ నాణ్యమైన విద్యను అందించలేని జాతీయ విద్యావిధానం అవసరమా అన్నది చర్చించాలి. ఉద్యోగాలు కల్పించలేని చదువులు అవసరమా అన్నది చర్చించాలి. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన దగ్గర్నుంచీ లెక్కలేసుకుంటే ప్రజలకన్నా వ్యాపారులు, కార్పోరేట్లు, రాజకీయ నేతలే బాగు పడ్డారు. వారికోసం ప్రజల జీవితాలను పణంగా పెడుతూ వస్తున్నారు. ఓట్లను కొల్లగొట్టి అధికారం చెలాయిస్తున్నారు. నీతి వాక్యాలు ప్రవచిస్తున్న రాజకీయ నాయకులు అంతా ఇందుకు అతీతం కాదు. రాజ్యాంగం పటిష్టంగా ఉండి..రాజకీయ నాయకుల పెత్తనం లేకుంటే ఇలా అనర్థాలు జరిగేవా అన్నది ప్రజలు ఆలోచన చేయాలి. పాలకులు అంటే పన్నులు వేయడం..తాము అనుకున్న పనులు చేసుకోవడం... దర్జాగా ఎసి గదుల్లో సుఖాలు అనుభవించడం.. ప్రత్యేక విమానాల్లో విహారాలు చేయడం వంటివన్నీ ప్రజల జీవితాలను పణంగా పెట్టి చేయాల్సిన ఆగత్యం ఉందా అన్నది ఆలోచనచేయాలి. గత కొన్నేళ్లు పార్లమెంట్ సమావేశాలు సరిగా సాగడం లేదు. ధరల పెరుగుదల, నిరుద్యోగం,మద్దతు ధరలు,రైతుల సమస్యలు, కరోనా సమస్యల గురించి చర్చ చేయాల్సి ఉన్నా చేయడం లేదు. మన రాజ్యాంగం పటిష్టంగా ఉన్నా వీటిపై చర్చ జరగక పోవడానికి గల కారాణాలు ఏమిటన్నది ముందు చర్చించాలి. అంటే రాజకీయపెత్తనమే దీనికి కారణమని అర్థం అవుతోంది. ఇలా జరగడం అసవరమా అన్నది ముందుగా ఆలోచనచేయాలి. ఇందుకు గల కారాణాలను చర్చించడంలో తప్పులేదు.

మొదటి పేజీ తరువాయి

# ఇండియా కూటమి కుప్పకూలింది

రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై లోక్ సభలో చర్చ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. 75వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నామని తెలిపారు. సభకు సెంగోల్ (రాజదండం) తీసుకువచ్చే కొత్త సంప్రదాయాన్ని ప్రారంభించామని వెల్లడించారు. ప్రజల ఆశీర్వాదం తమకు ఎప్పుడూ ఉంటుందని భావిస్తున్నామని తెలిపారు. వచ్చే ఎన్నికల్లోనూ ఎన్డీయే కూటమిదే విజయం అని మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఈసారి ఎన్నికల్లో బీజేపీకి 370కి పైగా సీట్లు వస్తాయని అన్నారు. మూడోసారి అధికారంలోకి వచ్చాక ఇంకా సంచలన నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు.

బీజేపీపై పోటీ చేయడానికి విపక్షాలు భయపడుతున్నాయని ఎద్దేవా చేశారు. కొంతమంది పోటీ చేసే స్థానాలు మార్చుకుంటున్నారని, ఈసారి కొందరు రాజ్యసభకు వెళ్లాలని నిర్ణయించుకున్నారని వ్యంగ్యం ప్రదర్శించారు. దొడ్డిదారిన రాజ్యసభకు వచ్చే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు బుద్ధి చెప్పినా విపక్షాలు ఇప్పటికీ తీరు మార్చుకోవడంలేదని మోదీ విమర్శించారు. మైనారిటీల పేరిట విపక్షాలు ఎంతకాలం రాజకీయాలు చేస్తాయి? మైనారిటీలు అంటే ఎవరు? అని ప్రశ్నించారు. మహిళలు మైనారిటీలు కాదా, రైతులు మైనారిటీలు కాదా? ఎంతకాలం ఇలా విభజన రాజకీయాలు చేస్తారు? అని నిలదీశారు. ఎన్నికలు వస్తున్నాయి... ఇప్పుడైనా కష్టపడండి అంటూ చురక అంటించారు.పదేళ్లు విపక్షంలో ఉన్నా కాంగ్రెస్ తీరు మారలేదని, కాంగ్రెస్ తోటి విపక్షాలను ఎదగనివ్వడంలేదని మోదీ ఆరోపించారు. అరిగిపోయిన టేప్ రికార్డర్ లాగా తమ ప్రభుత్వంపై పదే పదే అవే ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతలు కొత్త దుకాణాలు తెరుస్తున్నారని, కాంగ్రెస్ ఒకే ప్రొడక్ట్ ను మాటిమాటికీ లాంచ్ చేస్తోందని రాహుల్ గాంధీని ఉద్దేశించి పరోక్ష వ్యాఖ్యలు చేశారు. ఇక తమ పాలన గురించి చెబుతూ... 2014లో 11వ స్థానంలో ఉన్న భారత ఆర్థిక వ్యవస్థను 5వ స్థానానికి తీసుకువచ్చామని వెల్లడించారు. మూడోసారి అధికారంలోకి వచ్చాక ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఎవరు ఏం అనుకున్నా హ్యాట్రిక్ విజయం సాధిస్తామని ఆత్మవిశ్వాసం వ్యక్తం చేశారు. భారత్ సాధిస్తున్న విజయాలను కాంగ్రెస్ తక్కువ చేసి చూపుతోందని, తాము ఏ పథకం అమలు చేసినా రద్దు చేస్తామంటోందని ప్రధాని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ ప్రజలను గాంధీ కుటుంబం చాలా చిన్నచూపు చూసిందని విమర్శించారు. ఇప్పుడు కూడా వాళ్ల తీరు మారలేదని మండిపడ్డారు. భారతీయులు కష్టపడరని ఎర్రకోట సాక్షిగా ఆనాడు నెహ్రూ చెప్పారని మోదీ వెల్లడించారు. అమెరికా, చైనా, జపాన్, రష్యా పౌరులతో పోల్చుతూ భారత ప్రజల నైపుణ్యం తక్కువ అని చెప్పారని వివరించారు. కాంగ్రెస్ ఇప్పటికీ దేశ ప్రజలను తక్కువగా అంచనా వేస్తోందని, దేశ సామర్థ్యం మీద కాంగ్రెస్ కు నమ్మకం లేదని వ్యాఖ్యానించారు. ఇండియా కూటమి పేరుతో కాంగ్రెస్ హంగామా చేసిందని మోదీ ఎద్దేవా చేశారు. ఆ కూటమిలో నేతలకు ఒకరిపై ఒకరికి నమ్మకం లేదని, అందుకే కూటమి కుప్పకూలిందని అన్నారు. ఇలాంటి నేతలను ప్రజలు ఎలా నమ్ముతారని ప్రశ్నించారు. తాము ఆర్టికల్ 370ని రద్దు చేసి చూపించామని, చంద్రయాన్ విజయంతో చరిత్ర సృష్టించామని చెప్పారు. బ్రిటీష్ కాలం చట్టాలను రద్దు చేశామని పేర్కొన్నారు. దేశంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేశామని వివరించారు. 50 కోట్ల మంది పేదలతో బ్యాంకు అకౌంట్లు తెరిపించామని వెల్లడించారు. అయోధ్యలో భవ్యమందిరం నిర్మించామని, శ్రీరాముడు తన సొంత ఇంటికి వచ్చాడని తెలిపారు. వందేభారత్, నమో భారత్ రైళ్లు దేశ ప్రగతికి చిహ్నాలు అని పేర్కొన్నారు. మరో వంద రోజుల్లో తమ ప్రభుత్వం మూడోసారి ఏర్పడబోతోందని ధీమా వ్యక్తం చేశారు. తమ పాలనను ప్రజలు వెయ్యేళ్లకుపైగా గుర్తుంచుకుంటారని అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఓబీసీలు తీవ్రంగా నష్టపోయారని, కర్పూరీ ఠాకూర్ కు భారతరత్న ఇవ్వడం ద్వారా తాము ఓబీసీలను గౌరవించామని మోదీ వెల్లడించారు.

మొదటి పేజీ తరువాయి

# పదేళ్ల కెసిఆర్ పాలనలో ప్రాజెక్టులను అప్పగించలే

కృష్ణా నదిపై తెలంగాణలో ఉన్న ప్రాజెక్టులను నెల రోజుల్లో కృష్ణా రివర్ బోర్డు మేనేజ్‌మెంట్ కేఆర్ఎంబీకి అప్పగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఢిల్లీలో జరిగిన కేఆర్ఎంబీ రెండో సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ అంశంపై సోమవారం ఆయన తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఇందుకు సంబంధించిన ఆధారాలు కేఆర్ఎంబీ రెండో మీటింగ్ మినట్స్‌లోనే ఉన్నాయన్నారు. తాము నిలదీశాకే ప్రాజెక్టులపై ఢిల్లీకి లేఖ రాశారన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో కృష్ణాపై ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించలేదని, కేవలం రెండు నెలల పాలనలోనే రేవంత్ సర్కారు ఆ పని చేసిందని విమర్శించారు. తప్పులను కప్పి పుచ్చుకునేందుకే సర్కారు పెద్దలు ఇష్టారాజ్యంగా మాట్లాడు తున్నారని దుయ్యబట్టారు. ఢిల్లీకి ప్రాజెక్టులు అప్పగించి తెలంగాణను అడుక్కునే స్థితికి తీసుకువచ్చారని మండిపడ్డారు. రాజకీయాలు కాదు రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్య మన్నారు. తెలంగాణ ప్రయోజనాలకు నష్టం కలిగేలా వ్యవహరించవద్దని విజ్ఞప్తి చేశారు. ఆదివారం మీడియా సమావేశంలో రేవంత్‌రెడ్డి అర్థ సత్యాలు, అసత్యాలు మితి మీరిన భాష కనిపించాయన్నారు. ఉదయం పద్మ అవార్డుల గ్రహీతల సభలో హుందాగా మాట్లాడాలని చెప్పిన రేవంత్‌రెడ్డి మధ్యాహ్నానికి మాట మార్చారని, నీచమైన భాషతో కేసిఆర్‌ను దూషించారన్నారు. ప్రాజెక్టులు అప్పగించేది లేదని సీఎం అబద్దాలు మాట్లాడుతు న్నారన్నారు. ఇక నుంచి ప్రాజెక్టులపైకి వెళ్లాలంటే సీఆర్పీఎఫ్ అనుమతి తప్పనిసరన్నారు. ప్రాజెక్టుల అప్పగింత వల్ల ఏపీ లాభం జరుగుతుందని పత్రికలో వచ్చినా ఈ ముఖ్యమంత్రి నుంచి ఉలుకు పలుకు లేదని హరీశ్‌రావు మండిపడ్డారు. కృష్ణా ప్రాజెక్టులపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు మాజీ మంత్రి హరీష్ రావు స్పందించారు. సీఎం రేవంత్ నీచమైన పద్దతిలో కేసీఆర్ పై వ్యక్తిగత దూషణలు చేశారని మండిపడ్డారు. రేవంత్ భాష, ధోరణి చూసి ప్రజలు అసహ్యంచుకుంటున్నారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి మీడియా సమావేశంలో వితండవాదం తప్ప మరేమి లేదన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఢిల్లీలో కేఆర్ఎంబి సమావేశం జరిగిందని.. నెల రోజుల్లోపు 15 అవుట్‌లెట్స్‌ను కేఆర్ఎంబీకి అప్పగిస్తామని మినిట్స్‌లో చెప్పారని హరీష్ రావు అన్నారు. ప్రాజెక్టులు అప్పగించింది నిజం కాకుంటే ఎందుకు ఖండించలేదని హరీష్ ప్రశ్నించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులు అప్పగించేది లేదంటూ రంకెలేస్తోందన్నారు. అబద్దాల పునాదుల మీద ప్రభుత్వాలను నడపడం సరికాదన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో కేఆర్ఎంబీకి ప్రాజెక్టులు అప్పగించ లేదన్న హరీష్.. అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే రేవంత్ సర్కార్ ప్రాజెక్టులను అప్పగించదన్నారు. ఢిల్లీకి ప్రాజెక్టులు అప్పగించి తెలంగాణను అడుక్కునే స్థాయికి తీసుకువచ్చారని విమర్శలు చేశారు. చేసిన తప్పును కప్పి?పుచ్చుకునేందుకు కాంగ్రెస్ నేతలు ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తమకు రాజకీయాలు ముఖ్యం కాదన్న హరీష్ రావు.. రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమన్నారు. తెలంగాణ ప్రయోజనాలకు నష్టం కలిగించేలా వ్యవహరించవద్దని సూచించారు. కేఆర్ఎంబీ మీటింగ్‌లో ప్రాజెక్టులు అప్పగించడానికి అంగీకరించారని.. అందుకే వివాదం మొదలైందన్నారు. జనవరి 17న ఢిల్లీలో జరిగిన మీటింగ్‌లో ప్రాజెక్టుల అప్పగింతకు ఆమోదం తెలిపారని అన్నారు. మినిట్స్‌లో అది స్పష్టంగా ఉందని.. అయినా రాష్ట్ర ప్రభుత్వానికి ఉలుకు పలుకు లేదని విమర్శించారు. తాను 19న ప్రెస్‌మీట్ పెట్టి కడిగిన తర్వాత మేలుకున్నారన్నారు. తాము ఒప్పుకోలేదని లేఖ రాశారని చెప్పారు. ఫిబ్రవరి 1న రెండో కేఆర్ఎంబీ మీటింగ్ జరిగిందని.. ఆ మీటింగులో కూడా ప్రాజెక్టులు ఇవ్వడానికి ఒప్పుకున్నట్లు మినిట్స్‌లో ఉందన్నారు. అందులో పవర్ హౌజ్‌ల అప్పగింతకు మాత్రమే అభ్యంతరం చెప్పారని.. నీటి ప్రాజెక్టులపై మాత్రం అభ్యంతరం చెప్పలేదని మండిపడ్డారు. కేఆర్ఎంబీకి ప్రాజెక్టులు అప్పగించాలని నిర్ణయం తీసుకున్నట్లు రెండు రాష్ట్రాల ఈఎన్సీలు చెప్పారన్నారు. కేసీఆర్ ఉన్నంత వరకు ప్రాజెక్టులు అప్పగించలేదని.. కాంగ్రెస్ వచ్చాకే ప్రాజెక్టులు కేంద్రం చేతిలో పెట్టీ అడుక్కునే పరిస్థితి తెచ్చారన్నారు. రేవంత్ రెడ్డి అబద్దాల పునాదుల మీద ప్రభుత్వాన్ని నడపాలని అనుకుంటున్నా రన్నారు. ఇది శాంపిల్ మాత్రమే అని అసెంబ్లీలో పూర్తి వివరాలు చెబుతామన్నారు. పోతిరెడ్డి పాడు నుంచి నీరు తరలిస్తే పదవుల కోసం పెదవులు మూసుకున్నది మేము కాదు. నీ పక్కన ఉన్న ఉత్తమ్ రెడ్డి, కోమటిరెడ్డి పెదవులు మూసుకున్నారు. 610, పులిచింతల, వైఎస్ అన్యాయానికి వ్యతిరేకంగా జూలై 4, 2005న మేము కేబినెట్ నుంచి బయటకు వచ్చాం.. మేము బయటకు వచ్చాక మూడు నెలలకు పోతిరెడ్డి జీఓ వచ్చింది. టీడీపీలో ఉండి రేవంత్ ఆనాడు పెదవులు మూసుకున్నారు. పోతిరెడ్డి పాడుకు వ్యతిరేకంగా పోరాడింది మేము, పీజేఆర్. పోతిరెడ్డిపాడుపై 40 రోజులు అసెంబ్లీనీ స్తంభింపజేసినం మాజీ మంత్రి హరీష్‌రావు పేర్కొన్నారు.

# క్రీడల్లో రాణించిన శ్రీ చైతన్య విద్యార్థులను అభినందించిన - ప్రిన్సిపాల్ తిరుమల్

**సిద్దిపేట జిల్లా : ఫిబ్రవరి05,**

(హుస్నాబాద్ నియోజకవర్గం / సిద్దిపేట రోడ్డు ) శ్రీ చైతన్య విద్యాసంస్థలు సిద్దిపేట జోన్ లోని జోనల్ మీట్ లో భాగంగా సిద్దిపేటలోని రంగధాంపల్లి బ్రాంచ్ నందు గత శనివారం నాడు సిరిసిల్ల, హుస్నాబాద్,చేర్యాల, సిద్దిపేట బ్రాంచ్ లోని విద్యార్థినీ విద్యార్థులకు జూనియర్, సీనియర్ విభాగంలో కబడ్డీ, కో -కో, రిలేపరుగు పందెం పోటీలు నిర్వహించారు. ఈ జోనల్ మీట్ లో హుస్నాబాద్ బ్రాంచ్ నుండి కబడ్డీ జూనియర్ బాయ్స్ మొదటి బహుమతి, కబడ్డీ జూనియర్ గర్ల్స్ రెండో బహుమతి, కోకో సీనియర్స్ గర్ల్స్ మొదటి బహుమతి, 4ఐ100 రిలే పరుగు పందెం బాయ్స్ ప్రథమ, ద్వితీయ బహుమతి సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ తిరుమల్ తెలిపారు. గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ తిరుమల్, ఏవో తిరుపతి,డీన్ తిరుపతి, పీఈటి రాజు, రమ్య ఉపాధ్యాయ బృందం, తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.



# షాద్ నగర్ మున్సిపల్ బడ్జెట్ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే శంకర్

**ప్రభుత్వాలు మారినప్పుడు పాలసీలు కూడా మారుతుంటాయి**

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**మున్సిపల్ బడ్జెట్ ను ప్రవేశపెట్టిన కౌన్సిల్**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి**


**ఫిబ్రవరి 5 :**

సాధారణంగా ప్రభుత్వాలు మారినప్పుడు పాలసీలు కూడా మారుతూ ఉంటాయని అయితే ఏదేమైనా ప్రజల సంక్షేమ కోసం ఆ పాలసీలను అనుకూలంగా మార్చాలని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్ నగర్ పురపాలక సంఘంలో సోమవారం బడ్జెట్ మరియు సాధారణ సమావేశములు నిర్వహించడం జరిగింది. ఇట్టి 2024-25 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించిన బడ్జెట్ సమావేశము మరియు సాధారణ సమావేశమునకు షాద్ నగర్ నియోజకవర్గ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్, మున్సిపల్ చైర్మెన్, మున్సిపల్ కమీషనర్ వెంకన్న, వైస్ చైర్మెన్ నటరాజ్, కౌన్సిల్ సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు మరియు మున్సిపల్ సిబ్బంది హాజరయ్యారు. బడ్జెట్ అంచనా వివరములు ఆర్థిక సంవత్సరము 2024-25 సంవత్సరానికి అంచనా మొత్తం ఆదాయం ప్రారంభ నిల్వ, ప్రభుత్వ గ్రాంట్లు కలుపుకొని 2637.31లక్షలు

## అంచనా మొత్తం వ్యయం

ముగింపు నిల్వ (మిగులు) : 57.41లక్షలు, (487.35ం 1532.96) 2579.90 లక్షలు, (ప్రారంభ నిల్వ కలుపుకొని),

సొంత రెవిన్యూ వ్యయం 1962.90 లక్షలు, (వేతనాలు మరియు జీతాలు, పారిశుధ్య నిర్వహణ, పవర్ చార్జీలు, గ్రీన్ బడ్జెట్, 1/3 వెనుకబడిన ప్రాంతాలు, పరస్పర విలీన ప్రాంతాలు, ప్రజా సౌకర్యాలు మరియు వార్డుల వారీగా ఖర్చు).. (గ్రాంట్స్ ఆదాయం (గ్రాంట్స్ వ్యయం : 617.00 లక్షలు కాగా ఇట్టి అంచనా బడ్జెట్ రూ.2637.31 లక్షలకు మరియు సాధారణ సమావేశములలోని అంశాలను ఏకగ్రీవంగా తిరుమల చేసినట్టు మున్సిపల్ కమిషనర్ వెంకన్న తెలిపారు..



మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL

# రైతు పెరుమాళ్ రెడ్డిని ఆసుపత్రిలో పరామర్శించిన ఎమ్మెల్యే శంకర్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి**

**ఫిబ్రవరి 5 :**

రైతుల జీవితాలతో ఆడుకుంటామంటే చూస్తూ ఊరుకోమని ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు. సోమవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శంషాబాద్ లోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న నియోజకవర్గంలోని తంగేడుపల్లి గ్రామానికి చెందిన రైతు పెరుమాళ్ రెడ్డిని పరామర్శించారు. ఈ సందర్భంగా పెరుమాళ్ రెడ్డితో పాటు ఆయన భార్య అనితతో శంకర్ మాట్లాడారు.గ్రామంలో కరెంటు కనెక్షన్ తీసివేసిన వారి వివరాలను అడిగి తెలుసు కున్నారు. అనంతరం వైద్యులతో మాట్లాడి పెరుమాల్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పేరుమాల్ రెడ్డికి మంచి వైద్యాన్ని అందించాలని వైద్యులను సూచించారు. రైతులను ఎవరు ఇబ్బందికి గురిచేసినా ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. అధికారులు కూడా ఎవరి మాటలు నమ్మకూడదని పద్ధతి ప్రకారం నడుచుకోవాలని ప్రభుత్వాన్ని అధికారాన్ని ఎవరు వాడుకోకూడదని అల్టిమేటం జారీ చేశారు. గ్రామాల్లో ఏమైనా పగలు ప్రతికారాలు ఉంటే అవి వారే చూసుకోవాలని అధికారులను వారి బాధ్యతలను అడ్డం పెట్టుకొని ప్రజలకు రైతులకు ఇబ్బందులు కల్పిస్తే సహించనని అన్నారు. రాజకీయాల్లో కక్షపూరితంగా వ్యవహరించ కూడదని గ్రామాల్లో కలిసిమెలిసి ఉండాలని ఇలాంటివి మంచి పద్ధతి కాదని ఎమ్మెల్యేకు బాధితుడి భార్య అనితకు చెప్పారు. ఎలాంటి దిగాలు అవసరం లేదని తాను అండగా ఉంటానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.



**సంతోష పడ్డ బాధితులు**

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రైతు పెరుమాళ్ రెడ్డిని వెంటనే పరామర్శించి భరోసాగా నిలబడి కరెంటు విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తనీయమని హామీ ఇవ్వడంతో కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే శంకర్ నేరుగా బాధితుల్ని కలుసుకొని వారికి అండగా నిలబడ్డారు. ఎమ్మెల్యే స్వయంగా తమకోసం ఆసుపత్రికి రావడం పట్ల బాధితురాలు అనిత సంతోషం వ్యక్తం చేశారు. రాజకీయాలు ఎల్లప్పుడూ ఉంటాయని కానీ ప్రజలందరూ పార్టీలకు అతీతంగా చూడగలిగే వ్యక్తి ఎమ్మెల్యే శంకర్ అని అనిత అన్నారు. ఎమ్మెల్యేకు అనిత కృతజ్ఞతలు తెలిపారు..

# చౌదరిగూడ ప్రీమియం లీగ్ సీజన్4 క్రికెట్ టోర్నీ ప్రారంభించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## యువతకు క్రీడలు

## ఎంతో ముఖ్యం

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 4: నేటి యువతకు క్రీడలు ఎంతో ముఖ్యమని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్ నగర్ నియోజక వర్గం జిల్లేడు చౌదరిగూడెం మండల కేంద్రంలో చౌదరిగూడ ప్రీమియం లీగ్ సీజన్4 క్రికెట్ టోర్నీని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులకు కరాచరణం చేసి ప్రోత్సహించారు అనంతరం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడల పట్ల యువత మంచి క్రేజ్ సంపాదించుకుంటుందని చెప్పారు. క్రీడల వల్ల శారీరక, మానసిక బలం, ఆత్మస్థైర్యం ఉంటుందని అన్నారు..





# ఉపాధి కల్పనలో స్థానికులకు మొండిచేయి చూపిస్తున్న సింగరేణి ఓ బి యాజమాన్యాలు

## స్థానికేతర్లకు ప్రాధాన్యత

### సింగరేణి అధికారుల ఆదేశాలను సైతం లెక్క చేయని ఓ బి కంపెనీల యాజమాన్యాలు

**భద్రాద్రి జిల్లా బ్యూరో కర్నే బాబు**

**ఫిబ్రవరి:05 మరో ఉదయం**

ఉపాధి కల్పనలో స్థానికులకు మొండిచేయి చూపిస్తూ స్థానికేతర్లకు పెద్దపీట వేస్తూ ఒకరు ఇద్దరు కైనా ఉపాధి కల్పించమని ఏరియా అధికారులు ఆదేశాలు జారీ చేసినా పట్టించుకోని సింగరేణి ఓ బి యాజమాన్యాలు, స్థానికులకు 80 శాతం ఉపాధి కల్పించాల్సిందేనని స్వయానా నాటి డైరెక్టర్ పా నేటి సింగరేణి ఎండి బలరాం ఆదేశాలను సైతం పక్కన పెట్టారంటే సింగరేణిలో ఓబీ కంపెనీలు ఎంతటి ప్రభావాన్ని చూపిస్తున్నాయో అర్థం చేసుకోవాలి, వివరాల్లోకి వెళితే మణుగూరు సింగరేణి ప్రైవేట్ ఓబీ కంపెనీలలో పని చేయడానికి స్థానిక నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని ఈ ప్రాంత టీం లీడర్ అయిన సింగరేణి ఏరియా జి ఎం స్వయానా సంతకం చేసి పనికి తీసుకోమని చెప్పినప్పటికీ, క్రింది స్థాయి అధికారులు పట్టించుకోవడం లేదు. సింగరేణి భూ నిర్వాసిత నిరుద్యోగి చేసుకున్న దరఖాస్తు పైన సింగరేణి జిఎం సంతకం చేసి పంపినా కూడా ఆ సంతకానికి విలువ లేకుండా ప్రైవేట్ కంపెనీ యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తూ స్థానిక నిరుద్యోగుల ఉసురు పోసుకుంటున్నారు. స్థానిక నిరుద్యోగులకు ఉపాధి కల్పించకుండా, దొడ్డిదారిలో స్థానికేతర్లను పనిలో పెట్టుకొని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. సింగరేణి ఏరియా హాస్పిటల్ లో, ఎంపీటీసీ శిక్షణకై ఓబి కంపెనీలు ప్రతిరోజు పంపిస్తున్న మెడికల్, మైన్స్ ఒకేషనల్ ట్రైనింగ్ శిక్షణకు వంద మందిలో ఒకరు ఇద్దరు స్థానికులు అది కూడా పెద్దపెద్ద నాయకులు, అధికారులు సిఫారసు చేస్తే మాత్రమే,ప్రస్తుత పరిస్థితికి అద్దం పడుతున్న వైనం మహాలక్ష్మి,దుర్గా ఓ బి కంపెనీల చెక్ పోస్ట్ దగ్గర వాచ్ మెన్ లు నిరుద్యోగులను చివరికి కార్మిక సంఘాల నాయకులను కూడా సైట్ ఆఫీస్ లోపలికి రానివ్వకుండా అడ్డుకుంటున్న వైనం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. అసలు కంపెనీకి సంబంధించిన మేనేజర్ గాని, ఏజెంట్ గాని ఎప్పుడు కూడా కలిసే పరిస్థితి లేదు. ఏజెంటు పెట్టిన సంతకానికి కూడా విలువ లేకుండా రెండు నెలల నుంచి నిర్వాసితుడ్ని సింగరేణి అధికారులు తిప్పుతున్నారు, ఇంత దౌర్భాగ్య స్థితిలో ప్రైవేటు కంపెనీలు ఉన్నాయి, కార్మిక సంఘాల నాయకులు చెప్పినాగాని నిర్లక్ష్యం చేస్తున్న అహంకార ధోరణిలో ప్రైవేట్ కంపెనీ యాజమాన్యం ఏకచత్రాధిపత్యాన్ని ప్రదర్శిస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. సింగరేణి బొగ్గు గనుల ఏర్పాటుపై సర్వం కోల్పోయి అన్నమో రామచంద్రా అంటూ దీనంగా సింగరేణి వైపు చూస్తున్న స్థానికులు నిర్వాసితుల ఉపాధి కల్పన విషయమై "సింగరేణి సామాజిక బాధ్యత"లో భాగంగా చర్యలు చేపట్టాలనీ స్థానిక నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని నిరసనలు వెల్లువెత్తుతున్నాయి, ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం స్పందించాలని స్థానికులకు 80% ఉపాధి అవకాశాలు కల్పించేలా ఎండి బలరాం ఆదేశాలు అమలు చేయాలని అమలు చేయని స్థానిక యాజమాన్యాల పై, కాంట్రాక్టర్లపై స్థానిక యాజమాన్యం చర్యలు తీసుకోవాలి ఆకలితో అలమట్టిస్తున్న నిరుద్యోగులు కోరుతున్నారు.




# ఉద్యమకారులకు అన్యాయం చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం

## : పామేన భీమ్ భారత్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 4 :**

ఉద్యమకారులకు అన్యాయం చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం అని పామేన భీమ్ భారత్ అన్నారు . చేవెళ్ల కేంద్రంలో కెజిఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన తెలంగాణ ఉద్యమకారుల తరుపున ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కృతజ్ఞత సభ లో ముఖ్య అతిథిగా హాజరైన చేవెళ్ళ కాంగ్రెస్ అసెంబ్లీ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్. ఈ కార్యక్రమంలో భీమ్ భారత్ మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల లో తెలంగాణ ఉద్యమకారులకు ,అమరవీరుల కుటుంబాలకు ఇంటి స్థలం,ఇస్తామని మాటఇచ్చి అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేయడానికి ప్రయత్నిస్తున్న ప్రభుత్వానికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను... అనంతరం అమర వీరులకు జ్యోతి ప్రజ్వలన చేసారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అద్యక్షుడు డా.చీమ శ్రీనివాస్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చేవెల్ల పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ యాలాల మహేశ్వర్ రెడ్డి , పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ,పీసీసీ ఉపాధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, రాష్ట్ర సమన్వయ కమిటీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, చేవెళ్ళ సర్పంచ్ ఆగి రెడ్డి , పిఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట రెడ్డి, చేవెళ్ళ మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి ,పెంటయ్య , ఎంపీటీసీ చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు...




# పార్లమెంట్ ఎన్నికల షాద్ నగర్ అసెంబ్లీ ఇంచార్జీగా అందె మోహన్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 4:**

మరి కొన్ని నెలలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలకు ఇదివరకే ఇంచార్జిలను నియమించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా మంత్రులకు ఈ బాధ్యతలు అప్పగించింది. రాష్ట్రంలోని 17 పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను కూడా ఆ పార్టీ నియమించింది.సీఎం, డిప్యూటీ సీఎంకు చెరో రెండు పార్లమెంట్ నియోజీకవర్గాల బాధ్యతలు కట్టబెట్టింది. సీఎం రేవంత్ రెడ్డికి చేవెళ్ల, మహబూబ్ నగర్.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు అదిలాబాద్, మహబూబాబాద్ జిల్లాల బాధ్యతలు ఇచ్చింది. ఇటు పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఖమ్మం, ఉత్తమ్ కుమార్ రెడ్డికి నల్గొండ, కోమటిరెడ్డి వెంకటరెడ్డికి భువనగిరి, పొన్నం ప్రభాకర్ కు కరీంనగర్ పార్లమెంటు స్థానాల బాధ్యతలు అప్పగించింది.ఇకపోతే మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీలకు సైతం ఇన్చార్జిలను నియమించారు. ఇందులో భాగంగా పాలమురు పార్లమెంట్ పరిధిలోని షాద్ నగర్ అసెంబ్లీకి యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందేమోహన్ ను ఇన్చార్జిగా నియమించి అధిష్ఠానం ఉత్తర్వులు జారీ చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని నియోజక వర్గాల ఇంచార్జులను ఎంపిక చేశారు. కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా అందేమోహన్ తెలిపారు..



# యశోద ఆస్పత్రిలో ఎమ్మెల్యే యాదయ్యను పరామర్శించిన కేటీఆర్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 4 :**

హైదరాబాద్‌లోని సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చేవెళ్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే కాలె యాదయ్యను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదివారం పరామర్శించారు. ఎమ్మెల్యే కాలె యాదయ్య త్వరగా కోలుకుని ఆరోగ్యంగా తిరిగి ప్రజా క్షేత్రంలోకి రావాలని కేటీఆర్ ఆకాంక్షించారు.



# తగ్గుముఖం పట్టిన చలి

## క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్,ఫిబ్రవరి5(మరో ఉదయం):**

రాష్ట్ర వ్యాప్తంగా చలి తగ్గుముఖం పట్టింది. నెల రోజులుగా వణికిస్తున్న చలి మరో నాలుగు రోజుల్లో పూర్తిగా తగ్గిపోనున్నది. నాలుగు రోజులుగా పగటి ఉష్ణోగ్రతలు భారీగా పెరిగి పోవడంతో..రాత్రివేళ చలి తీవ్రత తగ్గుతూ వస్తున్నది. మరో నాలుగు రోజులు రాష్ట్ర వ్యాప్తంగా పొడి వాతావరణం ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. వారంలోగా ఎండలు పెరిగి చలి చాలావరకు తగ్గే పరిస్థితులు ఉన్నాయని చెప్పారు. హైదరాబాద్ నగరంలో చలితీవ్రత తగ్గుముఖం పట్టినా.. ఉష్ణోగ్రతల్లో మార్పులు ఉన్నా పొగమంచు ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా మినహా రాష్ట్ర మంతటా సగటు కనిష్ఠ ఉష్ణోగ్రతలు మూడు డిగ్రీల వరకు పెరిగాయి. రెండు జిల్లాల్లో పగటి ఉష్ణోగ్రత బాగా పెరిగినా రాత్రి మాత్రం ఇంకా చలి తీవ్రత కొనసాగుతున్నది.

# మానవత్వం చాటిన కరస్పాండెంట్

**అల్లంపూర్ మరో ఉదయం న్యూస్:**

మున్సిపాలిటీలోని శాంతినగర్ రవీంద్ర హై స్కూల్ దగ్గర ఎవరి ఆదరణ లేకుండా అనాధగా ఉంటున్న వెంకటేశ్వర్లుకు శాంతినగర్ సేవా సమితి ఆధ్వర్యంలో సరస్వతి విద్యానికేతన్ పాఠశాల కరస్పాండెంట్ రవి వెంకటేశ్వర్లకు అవసరమైన వస్తువులు నిత్యవసర సరుకులు ఆదివారం అందించారు .ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రవి మాట్లాడుతూ నేను ఒక్క నెల నుంచి రవీంద్ర హై స్కూల్ గ్రౌండ్ కి ఉదయం జాయిన్ కి వస్తున్నాను .వెంకటేశ్వర్లను గమనించి అవసరం అయ్యే నిత్యవసర సరుకులు సహాయం చేయాలనిపించింది .సేవాసమితి ఆధ్వర్యంలో సహాయం చేశాను. ఈ కార్యక్రమంలో సేవాసమితి సేకు అస్లాం షరీఫ్ మాట్లాడుతూ గతంలో కూడా రెస్పాండెంట్ ఎంతోమందికి సాయం చేయడం జరిగింది .ఆయనకి సేవాసమితి తరపున శాలువాతో సన్మానం చేయడం జరిగింది .ఇంకా ఇలాంటి సేవా కార్యక్రమాలకు ఎవరైనా సేవా సమితిలో పాల్గొని సాయం చేయగలరని షేక్ అస్లాం షరీఫ్ కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో రాజు ఖలీల్ హరీష్ కలిముల మాలిక్ భాష పాల్గొన్నారు



# విశ్వంభరలో చిరు సరసన త్రిష

మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'విశ్వంభర'. పాన్ ఇండియా స్థాయిలో వస్తున్న ఈ సినిమాకు బింబిసార' ఫేమ్ వశిష్ట దర్శకత్వం వహిస్తున్నాడు. సోషియో ఫాంటసీ బ్యాక్‌డ్రాప్‌లో ఈ మూవీ తెరకెక్కుతుండగా యువీ క్రియేషన్స్ సంస్థ సుమారు రూ. 200 కోట్లతో బ్జడెట్‌తో ఈ సినిమాను నిర్మిస్తుంది. ఆస్కార్ అవార్డు గ్రహీత ఎం ఎం కీరవాణి సంగీతం అందిస్తుండగా ఈ చిత్రాన్ని 2025 సంక్రాంతి కానుకగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇక ఈ చిత్రం ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. తాజాగా ఈ మూవీ షూటింగ్‌లో చిరంజీవి కూడా జాయిన్ అయ్యాడు. ఇక ఈ సినిమా కోసం చిరంజీవి ఫిజికల్‌గా ఫిట్‌గా తయారయ్యారు. దీనికి సంబంధించి ఇటీవల ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన జిమ్ వీడియో వైరల్‌గా మారింది. ఇదిలావుంటే ఈ సినిమాకు సంబంధించి సాలిడ్ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ మూవీలో కోలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష హీరోయిన్‌గా నటిస్తున్నట్లు చిత్రయూనిట్ తెలిపారు. ఇక 'విశ్వంభర' షూటింగ్‌లో చిరంజీవితో పాటు త్రిష కూడా జాయిన్ అయినట్లు వెల్లడించారు. 18ఏళ్ల క్రితం చిరంజీవితో 'స్టాలిన్' సినిమాలో నటించింది త్రిష. మళ్లీ ఇన్నాళ్లకు మెగాస్టార్‌తో జతకట్టనుంది. మెగా అభిమానులకు ఇది నిజంగా శుభవార్తే.



# గ్రామీ అవార్డులు గెల్చుకున్న భారతీయులు

## శంకర్ మహదేవన్, జాకీర్ హుస్సేన్‌లకు అవార్డులు

సంగీత రంగంలో ప్రతిష్టాత్మకంగా భావించే 66వ గ్రామీ అవార్డుల ప్రదానోత్సవం ఆదివారం రాత్రి అట్టహాసంగా జరిగింది. అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లో వైభవంగా జరిగిన ఈ కార్యక్రమంలో ప్రపంచ దేశాలకు చెందిన సినీ ప్రముఖులు తమ పాటలతో సందడి చేశారు. అంతర్జాతీయ వేదికపై జరిగిన ఈ వేడుకలో భారతీయ సంగీత కళాకారులు శంకర్ మహదేవన్ , జాకిర్ హుస్సేన్ విజయకేతనం ఎగురవేశారు. 'శక్తి' పేరుతో ఈ టీమ్ కంపోజ్ చేసిన 'దిస్ మూమెంట్' ఉత్తమ గ్లోబల్ మ్యూజిక్ ఆల్బమ్ అవార్డును సొంతం చేసుకుంది. జాన్ మెక్‌లాఫ్లిన్ (గిటార్), జాకిర్ హుస్సేన్ (తబలా), శంకర్ మహదేవన్(సింగర్), గణెశిశ్ రాజగోపాలన్ (వయోలిన్) ఇలా ప్రతిభ గల ఎనిమిది మంది 'శక్తి' బ్యాండ్ పేరుతో ఈ ఆల్బమ్ కంపోజ్ చేశారు. ప్రపంచ వ్యాప్తంగా ఎంతోమంది పోటీని ఎదుర్కొని 'శక్తి' టీమ్ విజేతగా నిలిచింది. వీరికి అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుతున్నాయి. అలాగే మిడ్ నైట్స్ ఆల్బమ్‌కు గానూ టేలర్ స్విఫ్ట్ ఆల్బమ్ ఆఫ్ ది ఈయర్ పురస్కారం అందుకున్నారు. శంకర్ మహదేవన్ మాట్లాడుతూ 'ప్రతి విషయంలో నాకు ఎంతో ప్రోత్సాహం అందించిన నా భార్యకు ఈ అవార్డును అంకితం చేస్తున్నాను. దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నా' అని తెలిపారు.

గ్రామీ – 2024 విజేతలు..

ఉత్తమ ర్యాప్ ఆల్బమ్ – మైఖేల్ (కిల్లర్ మైక్)
ఉత్తమ ఆఫ్రికన్ సంగీత ప్రదర్శన – టైలా (వాటర్)
ఉత్తమ రాక్ సాంగ్, ప్రదర్శన – బాయ్‌జెనియస్ (నాట్ స్టాం÷–రగ్ ఎనఫ్)
ఉత్తమ రాక్ ఆల్బమ్ – పారామోర్ (దిస్ ఇజ్ వై)
ఉత్తమ కామెడీ ఆల్బమ్ – దేవ్ చాపెల్ ( వాట్స్ ఇన్ ఏ నేమ్)
ఉత్తమ కంట్రీ సాంగ్, సోలో ప్రదర్శన – క్రిస్ స్టేప్లెటన్ (వైట్ హార్స్)
మ్యాజిక్ వీడియో – జోనథన్ ÷–లకైడ్ ఎమ్ కూపర్ (ఐయామ్ ఓన్లీ స్లీపింగ్)
గ్లోబల్ మ్యూజిక్ ప్రదర్శన – జాకిర్ హుస్సేన్, బెలా ఫెక్ (పష్టో)
గ్లోబల్ మ్యూజిక్ ఆల్బమ్ – శక్తి (దిస్ మూమెంట్)
ఉత్తమ క్లాసికల్ సోలో వోకల్ ఆల్బమ్ – జూలియా బూల్లక్, సోలోయిస్ట్ (వాకింగ్ ఇన్ ద డార్క్)









# బ్యాచ్‌లర్ పార్టీ ఇచ్చుకున్న రకుల్

తన అందం, అభినయంతో టాలీవుడ్‌తోపాటు బాలీవుడ్‌లో కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకున్న భామల్లో టాప్‌లో ఉంటుంది రకుల్ ప్రీత్ సింగ్. టాలీవుడ్‌లో అగ్రహీరోలతో నటించిన ఈ ఢిల్లీ భామ ప్రస్తుతం తన దృష్టిని అంతా బాలీవుడ్‌పైనే పెట్టింది. అయితే ఈ భామ త్వరలో పెళ్లి పీటలు ఎక్కనున్న విషయం తెలిసిందే. బాలీవుడ్ నటుడు జాకీ భగ్నానీతో రకుల్ ఈ నెల 21న గోవాలో పెళ్లి చేసుకోబోతుంది. ఈ క్రమంలో రకుల్ ప్రీత్ సింగ్ తన స్నేహితులకు బ్యాచిలర్ పార్టీ ఇచ్చింది. థాయ్ లాండ్ వేడుకగా ఈ బ్యాచిలర్ పార్టీ జరుగగా.. ఈ పార్టీకి టాలీవుడ్ హీరోయిన్స్ ప్రగ్యా జైస్వాల్, సీరత్ కపూర్, మంచు లక్ష్మి తదితరులు హాజరయ్యారు. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఫిబ్రవరి 21న గోవాలోని ఓ రిసార్ట్‌లో కుటుంబసభ్యులు, స్నేహితులు, సన్నిహితుల సమక్షంలో రకుల్ పెళ్లి గ్రాండ్‌గా జరుగనుంది. ఇదిలావుంటే.. రకుల్ ప్రస్తుతం హిందీలో మేరీ పత్నీ కా రీమేక్‌లో నటిస్తోంది. ఈ మూవీ చిత్రీకరణ దశలో ఉంది. మరోవైపు తమిళంలో తెరకెక్కుతున్న ఇండియన్ 2 సినిమాలో ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తోంది. రకుల్ తెలుగులో చివరగా 2021లో వచ్చిన కొండపొలంలో నటించింది. ఆ తర్వాత హిందీపైనే ఎక్కువ ఫోకస్ పెట్టింది.

# నటి శ్రీదేవి మృతిపై నకిలీ పత్రాలు

## యూట్యూబర్‌పై సిబిఐ ఛార్జిషీటు



అలనాటి అందాల తార శ్రీదేవి మృతిపై నకిలీ పత్రాలు సృష్టించిన ఓ యూట్యూబర్‌పై ఛార్జిషీట్ దాఖలు చేసినట్లు సీబీఐ అధికారులు తాజాగా వెల్లడించారు. ఒడిశా రాజధాని భువనేశ్వర్‌కు చెందిన దీప్తి అనే మహిళ తాను సోషల్ మీడియాలో ప్రమోట్ అయ్యేందుకు శ్రీదేవి మృతి అంశాన్ని వాడుకున్నట్లు తెలిపారు. శ్రీదేవి మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తూ దీప్తి.. సామాజిక మాధ్యమాల్లో అనేక చర్చలు జరిపింది. ఆ సందర్భంగా ఓ యూట్యూబ్ ఇంటర్వ్యూలో వివాదాస్పద వ్యాఖ్యలు చేసింది. శ్రీదేవి మరణంపై తాను సొంతంగా విచారణ జరిపినట్లు తెలిపింది. అందులో యూఏఈ, భారత్ ప్రభుత్వాలు నిజాలను దాచి పెట్టాయని ఆరోపించింది. తన వాదనలకు బలం చేకూర్చేలా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ లేఖలతోపాటు, సుప్రీంకోర్టు, యూఏఈ ప్రభుత్వ డాక్యుమెంట్లను చూపించింది. దీంతో దీప్తిపై ముంబైకి చెందని న్యాయవాది చాందినీ షా.. సీబీఐకి ఫిర్యాదు చేశారు. ఆమె చూపిన పత్రాలన్నీ నకిలీవని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదులో దీప్తి లాయర్ భరత్ సురేశ్ కుమార్ పేరును కూడా చేర్చారు. దీంతో రంగంలోకి దిగిన సీబీఐ అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఈ దర్యాప్తులో దీప్తి చూపిన ప్రధాని, రక్షణ మంత్రి లేఖలు నకిలీవని నిర్ధారించారు. ఈ మేరకు ఆమెపై ఛార్జిషీట్ దాఖలు చేశారు. మరోవైపు సీబీఐ ఛార్జిషీట్ దాఖలు చేయడంపై దీప్తి స్పందించారు. తన వాంగ్మూలం నమోదు చేయకుండా సీబీఐ ఛార్జిషీటు దాఖలు చేయడం దారుణమని వ్యాఖ్యానించారు. అంతేకాకుండా తనపై మోపిన అభియోగాలకు సంబంధించిన సాక్ష్యాలను కోర్టుకు అందజేస్తానని చెప్పారు. కాగా, ఈ అంశంలో దీప్తిపై గతేడాది సీబీఐ అధికారులు కేసు నమోదుచేశారు. డిసెంబరు 2న భువనేశ్వర్‌లోని ఆమె నివాసంలో సోదాలు నిర్వహించిన అధికారులు.. దీప్తి ఫోన్, ల్యాప్‌టాప్ సహా పలు డిజిటల్ పరికరాలను సీబీఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నటి శ్రీదేవి మరణంపై దీప్తి చేసిన ఆరోపణలు నిరాధారమైనవని, నకిలీ పత్రాలు సృష్టించారని కోర్టుకు సమర్పించిన నివేదికలో సీబీఐ పేర్కొంది. 2018 ఫిబ్రవరిలో శ్రీదేవి దుబాయ్‌లో మృతి చెందిన సంగతి తెలిసిందే.

# ఎఫ్-2 కాంబోలో అనిల్ రావిపూడి కొత్త చిత్రం

దర్శకుడు అనిల్ రావిపూడి మరోమారు తన పాత కాంబోనో రాబోతున్నాడు. బాలకృష్ణ తో 'భగవంత్ కేసరి' అనే విజయవంతమైన సినిమా చేసాడు. తరువాత అనిల్ రావిపూడి ఎవరితో చేస్తున్నాడనే విషయంపై ఇప్పుడు ఒక క్లారిటీ వచ్చింది. తన తదుపరి సినిమా వెంకటేష్ కథానాయకుడిగా చేస్తున్నాడు అని తెలిసింది. అయితే ఇందులో ఇంకొక కథానాయకుడిగా వరుణ్ తేజ్ కూడా నటిస్తున్నాడని అంటున్నారు. అయితే ఈ సినిమా మాత్రం 'ఎఫ్ 2' సినిమాకి సీక్వెల్ మాత్రం కాదంటున్నారు. ఎందుకంటే ఇంతకు ముందు వెంకటేష్, వరుణ్ తేజ్ ఇదే అనిల్ రావిపూడి దర్శకత్వంలో 'ఎఫ్ 2' అనే సినిమాలో నటించారు అది చాలా పెద్ద హిట్ అయిన విషయం కూడా తెలిసిందే. ఆ తరువాత ఆ సినిమాకి సీక్వెల్ గా 'ఎఫ్ 3' కూడా వచ్చింది కానీ, అది 'ఎఫ్ 2' అంత విజయవంతం కాలేదు. ఇప్పుడు మళ్ళీ వెంకటేష్, వరుణ్ తేజ్ అనగానే ఆ సినిమాలకి సీక్వెల్ గా ఉంటుంది అని అనుకుంటున్నారు, కానీ ఇది పూర్తిగా దానికి భిన్నమైన కథ అని తెలిసింది. అందుకే ఆ సినిమాకి ఇది సీక్వెల్ కాదు అని అంటున్నారు. ఈ సినిమాకి కూడా దిల్ రాజు నిర్మాత అనే తెలిసింది. వెంకటేష్ తాజా చిత్రం 'సైంధవ్' సంక్రాంతికి విడుదలైంది, బాక్స్ ఆఫీస్ దగ్గర డిజాస్టర్ కూడా అయిన విషయం తెలిసిందే. ఇంకో పక్క వరుణ్ తేజ్ కి కూడా ఈమధ్య కాలంలో సరైన హిట్ సినిమా లేదు. ఇప్పుడు ఈ ఇద్దరికీ అనిల్ రావిపూడి ఈ సినిమాతో ఒక మంచి విజయం అందిస్తాడని అనుకుంటున్నారు. ఈసారి సంగీత దర్శకుడిగా భీమ్స్ సిసిరోలియో ని తీసుకుంటున్నట్టుగా సమాచారం.



Edited,printed,published and Owned by sredharPrinted at M/S Kakatiya Printers,H.No.24-91/72,73,74 IDA,Uppal,Uppal Mandal,Medchal-Malkajgiri District, Telangana, Published at, H.No. 1-5-631/276,Ambedkar Colony, Old Alwal Village, Alwal Mandal, Medchal-Malkajgiri District,Telangana., Cell : 91548 42842, Editor: GILAKARA SRIDHAR RNI No. TELTEL/2016/71618., Email : maroudayam20@gmail.com